సాక్షి
చిత్తూరు
ఆదివారం । 26 । ఫిబ్రవరి । 2023



బంగారం :

24 క్యారెట్లు 10 గ్రాములు రూ.54,000

22 క్యారెట్లు ఒక గ్రాము రూ.5,100

వెండి:

హోల్‌సేల్ ధర (కిలో) రూ.68,000

రిటైల్ వెండి గ్రాము రూ.69.00

	గరిష్టం	కనిష్టం
చిత్తూరు	33	17
తిరుపతి	33	17
తిరుమల	29	13
గూడూరు	33	19
నగరి	34	18



బస్టాండ్ నిర్మాణంపై చర్చ

తిరుపతి అర్బన్: తిరుపతి సెంట్రల్ బస్టాండ్ నిర్మాణ విషయమై ఎంఎస్ రైట్స్ కంపెనీ ప్రతినిధులు, ఆర్టీసీ ఈడీలు, డీపీటీఓ చెంగల్‌రెడ్డి చర్చించారు. వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు పాల్గొన్నారు.

ఉద్యాన ఉత్తేజం!

జిల్లాలో ఉద్యాన పంటల సాగును ప్రభుత్వం విశేషంగా ప్రోత్సహిస్తోంది. విప్లవాత్మకమైన పథకాలను అమలు చేస్తూ రైతుల్లో ఉత్తేజం నింపుతోంది. విత్తు నాటినప్పటి నుంచి పంట చేతికందే వరకు అధికారులు పర్యవేక్షించేలా జాగ్రత్తలు తీసుకుంటోంది. వినూత్న విధానాలతో అధిక దిగుబడి సాధించేలా రైతులకు దిశానిర్దేశం చేస్తోంది. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ నాణ్యమైన ఫలసాయం పొందేందుకు పూర్తి సహకారం అందిస్తోంది. అన్నదాతల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పిస్తోంది.



కుప్పం కొత్తిండ్లులో సాగులో ఉన్న డ్రాగన్ ఫ్రూట్

పండ్లు, పూలు, కూరగాయల సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం

- రాయితీ పథకాలతో వెన్నుదన్ను
- అవసరాలకు తగ్గట్టు సలహాలందిస్తున్న అధికారులు
- రైతు ఉత్పత్తి సంఘాలతో మార్కెటింగ్



కుప్పంలో పూలతోట పరిశీలిస్తున్న కలెక్టర్ హరినారాయణన్, జేసీ వెంకటేశ్వర్ (ఫైల్)



కుప్ప రైతు ఉత్పత్తిదారుల సంఘ భవనంలో తిరుమలకు పంపేందుకు సిద్ధమవుతున్న పుష్పాలు

సాక్షి, చిత్తూరు : జిల్లాలో ఉద్యానపంటల సాగుకు రైతులు మొగ్గు చూపుతున్నారు. ప్రభుత్వ పథకాలు, రాయితీలను సక్రమంగా వినియోగించుకుంటున్నారు. పూలు, పండ్లు, కూరగాయల సాగును కొత్త పుంతలు తొక్కిస్తున్నారు. ఫలితంగా ఉద్యాన రైతులు లాభాల బాటన పయనిస్తున్నారు.

రైతుకు వెన్నుదన్నుగా..

ఉద్యాన పంటలు సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తోంది. ఉద్యాన, ఇతర అనుబంధ శాఖల ద్వారా సహకారం అందిస్తోంది. పండ్లు, పూలు, కూరగాయల పంటల విస్తీర్ణం ఏటా పెరిగేలా చర్యలు చేపడుతోంది. తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం సాధించేలా రైతులకు అవగాహన కల్పిస్తోంది.

ఎప్పటికప్పుడు పర్యవేక్షణ

ఉద్యాన పంటల సాగును అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. పంట రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తున్నారు. అందుబాటులోని సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పిస్తున్నారు. ఆర్‌బీకే సిబ్బంది ద్వారా ప్రభుత్వ పథకాలను సకాలంలో అందజేస్తున్నారు. ఆధునిక పరికరాలను పంపిణీ చేస్తున్నారు.

ఉద్యాన రైతుల సంక్షేమానికి పథకాలు

- సమగ్ర ఉద్యాన అభివృద్ధి మిషన్ (ఎంఐడీహెచ్) పథకం కింద 2022–23లో రూ.7.12 కోట్లు ఆర్థిక లక్ష్యంతో 888.93 హెక్టార్లలో పండ్ల తోటల విస్తరణకు చర్యలు చేపట్టారు. రక్షిత వ్యవసాయం కింద 4.2 హెక్టార్లలో పాలీ హౌసులు, 3.51 హెక్టార్లలో షేడ్ నెట్ హౌసుల్లో కూరగాయలు సాగు చేస్తున్నారు. ప్లాస్టిక్ మల్చింగ్ పథకం కింద 462.96 హెక్టార్లలో పూల సాగు చేపట్టారు.
- రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (ఆర్‌కేవీవై) పథకం కింద రూ.1.3 కోట్ల లక్ష్యంతో 223 హెక్టార్లలో పందిరి కూరగాయల సాగు, మామిడి, మిరపలో సమగ్ర సస్య రక్షణ పథకాలు అమలు చేస్తున్నారు.
- ఆంధ్ర ప్రదేశ్ సమీకృత నీటిపారుదల వ్యవసాయ పరివర్తన పథకం (ఏపీఐఐఏటీపీ) కింద చిన్న, సన్న కారు రైతుల వ్యవసాయ ఉత్పత్తి, లాభాలను పెంచేందుకు చర్యలు చేపట్టారు. రూ.424.82 లక్షలతో పందిరి నిర్వహణ, నీటిలో కరిగే ఎరువుల వినియోగం, ఉద్యాన పంటలలో సేంద్రియ విధానాలు అమలు చేస్తున్నారు.
- ఆంధ్రప్రదేశ్ నీటి పారుదల, జీవనోపాదుల అభివృద్ధి పథకం (ఏపీఐఎల్ఐపీ) కింద టమాటా, మామిడి ప్రాసెసింగ్‌కు సంబంధించి రైతు సంఘాలు ఏర్పాటు చేశారు. వీటి అవసరాల నిమిత్తం రూ.215 లక్షలు కేటాయించారు.

యాజమాన్యంపై శిక్షణ

రైతులకు నూతన సాంకేతిక పరిజ్ఞానం అందించి తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం పొందడంపై రైతులకు శిక్షణ ఇస్తున్నారు. మామిడిలో రైతులు పాటించాల్సిన సస్యరక్షణ, యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పిస్తున్నారు.

సబ్సిడీపై డ్రిప్ స్ప్రింక్లర్లు

ఉద్యాన పంటల సాగులో డ్రిప్ ఇరిగేషన్ పాత్ర ప్రత్యేకం. తక్కువ నీటి వనరులతో ఎక్కువ సాగు చేసేందుకు ప్రభుత్వం డ్రిప్ స్ప్రింక్లర్లను రాయితీతో అందిస్తోంది. సామాన్య రైతులు కూడా ఈ పరికరాలను అందుబాటులోకి తీసుకువచ్చింది.

పకడ్బందీగా మార్కెటింగ్

జిల్లాలో రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఆయా సంఘాల సభ్యులకు ప్రత్యేక శిక్షణ ఇప్పించి మరింత బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టింది. పంట ఉత్పత్తులను పకడ్బందీగా మార్కెటింగ్ చేసుకునే వెసులుబాటు కల్పించింది.

శ్రీవారికి పూల సరఫరా అదృష్టం

కుప్పం ఉద్యాన రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహకారం సంఘం ద్వారా రైతులందరం సమష్టిగా పనిచేసి లాభాలు పొందుతున్నాం. టీటీడీకి పూలు సరఫరా చేస్తున్నాం. శ్రీవారికి పూలు సమర్పించడం మా అదృష్టంగా భావిస్తున్నాం. ఇతర ప్రాంతాలకు కూడా ఆర్డర్లపై పూలు ఎగుమతి చేస్తున్నాం. ఉద్యాన శాఖ అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకుంటున్నాం.

– శరవణ, అధ్యక్షుడు, కుప్పం ఉద్యాన రైతు ఉత్పత్తిదారుల సంఘం

సబ్సిడీతో ప్రోత్సాహం



నేను నాలుగు ఎకరాల్లో డ్రాగన్ ఫ్రూట్ సాగు చేస్తున్నా. మూడు ఎకరాల్ల చామంతి, రెండు ఎకరాల్లో బంతి, అలాగే బొప్పాయి, అరటి పండిస్తున్నా. ప్రభుత్వం కూడా సకాలంలో సబ్సిడీపై వివిధ పథకాలు అందిస్తూ ప్రోత్సహిస్తోంది. పంట దిగుబడి బాగా వస్తే ఎకరాకి దాదాపు రూ.లక్ష వరకు మిగులుతోంది.

– కుమారస్వామి, రైతు, కొత్తిండ్లు, కుప్పం మండలం

పూర్తిస్థాయిలో ప్రోత్సాహకాలు



ఉద్యాన పంటల సాగుకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో ప్రోత్సాహకాలు అందిస్తోంది. పండ్ల తోటలు పెంపకానికి మొదటి మూడేళ్లలో 40 శాతం రాయితీ అందిస్తున్నాం. పూలు, కూరగాయల పెంపకం, పాలిహౌస్ , నెట్ హౌస్ నిర్మాణానికి సబ్సిడీ ఇస్తున్నాం. మినీ ట్రాక్టర్లు, స్ప్రేయర్ల కొనుగోలుతోపాటు, ప్యాక్ హౌస్ ఏర్పాటుకు 50 శాతం వరకు రాయితీ అందిస్తున్నాం.

– మధుసూదన్ రెడ్డి, జిల్లా ఉద్యాన శాఖాధికారి



నైపుణ్య పరీక్ష

పోలీసులు శిక్షణ సమయంలో కఠోర సాధన చేస్తారు. అత్యాధునిక ఆయుధాలను ప్రయోగించడంలో ప్రత్యేక శిక్షణ పొందుతారు. విధుల్లో చేరిన తర్వాత అహర్నిశలు శ్రమించి పొందిన నైపుణ్యాలను ప్రదర్శించే అవకాశం అరుదుగా వస్తుంటుంది. దీంతో నేర్చుకున్న విద్యను మరచిపోయే ప్రమాదముంటుంది. అందుకే పోలీసులు పునశ్చరణ తరగతులు నిర్వహిస్తున్నారు. చిత్తూరు–బలిజకండ్రిగ మార్గంలోని పోలీస్ ఫైరింగ్ కేంద్రంలో ప్రాక్టీస్ చేయిస్తున్నారు. శనివారం పునశ్చరణ తరగతులను ఎస్పీ రిశాంత్‌రెడ్డి పరిశీలించారు. స్వయంగా ఆయన సైతం గన్ ఫైరింగ్‌లో పాల్గొన్నారు. - చిత్తూరు అర్బన్/గంగాధరనెల్లూరు

న్యూస్‌రీల్

సమష్టి కృషితోనే ఆర్టీసీ మనుగడ



రికార్డులు పరిశీలిస్తున్న ఈడీ గోపీనాథ్‌రెడ్డి

చిత్తూరు రూరల్: అధికారులు, సిబ్బంది సమష్టిగా పనిచేస్తేనే ఆర్టీసీ మనుగడ సాధ్యమని కడప జోన్–4 ఈడీ గోపీనాథ్‌రెడ్డి తెలిపారు. శనివారం చిత్తూరు–2 డిపోను ఆయన తనిఖీ చేశారు. ఆర్టీసీ ఆదాయం, డీజిల్ ఆదా, కార్గో తదితర విషయాలపై ఆరా తీసి రికార్డులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా బస్సుల సంఖ్య పెంచుతామన్నారు. బస్సుల కండీషన్‌ను మరింత మెరుగుపరచాలని సూచించారు. అధికారులు ఇబ్రహీం, జగదీష్ పాల్గొన్నారు.

'గ్రాంట్ ఇన్ ఎయిడ్'కు దరఖాస్తులు

చిత్తూరు కలెక్టరేట్ : ఎన్‌జీఓ, వలంటీర్ ఆర్గనైజేషన్స్ గ్రాంట్ ఇన్ ఎయిడ్ పొందేందుకు అర్హులైనవారు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి మూర్తి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ 2022–23 విద్యాసంవత్సరానికి గ్రాంట్ ఇన్ ఎయిడ్ కోసం www.ngo.tribal.gov.in వెబ్‌సైట్‌లో ఈ నెల 27 నుంచి మార్చి 12వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనంతరం 3 సెట్ల ప్రతిపాదనలను గిరిజన సంక్షేమ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి గెలుపే లక్ష్యం



ఓటరు జాబితా అందిస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

పాలసముద్రం : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని డిప్యూటీ సీఎం నారాయణస్వామి పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని ప్రజాప్రతినిధులు, కార్యకర్తలకు ఓటర్ల జాబితాను అందించారు. డిప్యూటీ సీఎం మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ బలపరిచిన శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని గెలిపించే బాధ్యత మనందరిపై ఉందన్నారు. పకడ్బందీగా పోలింగ్ చేయించేందుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎస్.శివప్రకాష్ రాజు, నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు సాయి కిషోర్‌రెడ్డి, మండల కన్వీనర్ తులసి, వైస్ ఎంపీపీ శేఖర్ పాల్గొన్నారు.

తెప్పోత్సాహం



బంగారుపాళెం: మొగిలి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు శనివారం రాత్రి తెప్పోత్సవంతో పరిపూర్ణమయ్యాయి. ఈ సందర్భంగా కామాక్షీ సమేత మొగిలీశ్వరస్వామిని విశేషంగా అలంకరించి ఆలయ పుష్కరిణిలో ఏర్పాటు చేసిన తెప్పపై కొలువుదీర్చారు. ఆదిదంపతులు తెప్పపై విహరిస్తూ కటాక్షించారు. గణేష్‌బాయ్స్ ఉభయదారులుగా వ్యవహరించారు. ఈఓ మునిరాజా, ధర్మకర్త విజయకుమార్ పాల్గొన్నారు

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



విద్యార్థులకు పట్టాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

కుప్పంరూరల్ : పట్టణంలోని కుప్పం ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ఘనంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ముఖ్యఅతిథి అనంతపురం జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ శశిధర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివితే లక్ష్యాలను సాధించవచ్చన్నారు. కళాశాల చైర్మన్ బీసీ నాగరాజు, వైస్ చైర్మన్ సునీల్‌రాజ్ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు అంతర్జాతీయ సంస్థల్లో పని చేయడం గర్వంగా ఉందని తెలిపారు. అనంతరం బీటెక్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీఈఓ సాగర్‌రాజ్, ప్రిన్సిపల్ సుధాకర్‌బాబు, వైస్ ప్రిన్సిపల్ భాస్కరన్ పాల్గొన్నారు.

విజయవంతంగా పిల్లలకు టీకా

చిత్తూరు రూరల్: జిల్లా వ్యాప్తంగా చేపట్టిన చిన్నపిల్లల వ్యాక్సినేషన్ శనివారం విజయవంతంగా పూర్తి చేశారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు 8 బృందాలుగా ఏర్పడి డ్రైవ్ నిర్వహించారు.

క్లుప్తంగా

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి


హేమంత్ మృతదేహం


హేమంత్(ఫైల్)

పలమనేరు/పుంగనూరు : మండలంలోని మండిపేట కోటూరుకు చెందిన కుపేంద్రనాయుడు కుమారుడు హేమంత్(32) పుంగనూరు మండలం గుడిసిబండ వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మదనపల్లెలోని ఓ ప్రైవేటు హ్యాచరీలో వాక్సినేటర్‌గా పనిచేస్తున్న హేమంత్ తన బైక్‌పై కంపెనీకి వెళుతూ ప్రమాదవశాత్తు బ్యారికేడ్లను ఢీకొని అక్కడికక్కడే మృతిచెందాడు.

త్వరితగతిన శ్రీనివాస సేతు మూడోదశ పనులు


అధికారులతో సమీక్షిస్తున్న టీటీడీ ఈఓ ధర్మారెడ్డి

తిరుపతి అలిపిరి: శ్రీనివాస సేతు మూడవ దశలో నిర్మాణంలో ఉన్న దాదాపు 6 స్టీల్ గర్డర్లను రైల్వే అధికారులతో సమన్వయం చేసుకుని ఏప్రిల్ 15వ తేదీలోపు అమర్చే విధంగా చర్యలు తీసుకోవాలని టీటీడీ ఈఓ ఏవీ ధర్మారెడ్డి ఆదేశించారు. టీటీడీ పరిపాలనా భవనంలో శనివారం తిరుపతి మున్సిపల్ కమిషనర్ అనుపమ అంజలితో కలిసి ఈఓ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ రామానుజ సర్కిల్ నుంచి రేణిగుంట వైపు, తిరుచానూరు మార్కెటింగ్ యార్డ్ వరకు ఉన్న శ్రీనివాస సేతు పనులను మార్చి 15వ తేదీలోపు పూర్తి చేయాలన్నారు. శ్రీనివాస సేతు పనులు ఇప్పటికే 89 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులు కూడా మే 15వ తేదీ లోపు పూర్తి చేయాలని చెప్పారు. సుబ్బలక్ష్మి సర్కిల్ వద్ద పచ్చదనం పెంపొందించాలన్నారు. ఈ సమావేశంలో జేఈఓలు సదాభార్గవి, వీరబ్రహ్మం, ఎఫ్ఎఅండ్ సీఏఓ బాలాజీ, సీఈ నాగేశ్వరరావు, మున్సిపల్ ఎస్ఈ మోహన్ పాల్గొన్నారు.

అలసత్వం లేకుండా విధులు


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్జేడీ బాబు

చిత్తూరు కలెక్టరేట్ : అధ్యాపకులు ఎలాంటి అలసత్వం లేకుండా విధులు నిర్వర్తించాలని డిగ్రీ కళాశాల ఆర్జేడీ పి.బాబు ఆదేశించారు. శనివారం నగరంలోని సావిత్రమ్మ మహిళా డిగ్రీ కళాశాలను ఆయన తనిఖీ చేశారు. ఆర్జేడీ మాట్లాడుతూ సావిత్రమ్మ డిగ్రీ కళాశాల త్వరలో నాక్ అనుమతికి సిద్ధమవుతోందని, అందుకు తగ్గట్టు పకడ్బందీ చర్యలు చేపట్టాలని సూచించారు. కళాశాల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని వెల్లడించారు. ప్రిన్సిపల్ మనోహర్, వైస్ ప్రిన్సిపల్ నరేంద్రకుమార్, అధ్యాపకులు ఉషారాణి, రుక్మిణి పాల్గొన్నారు.

దాడి చేసిన ఇద్దరిపై కేసు

చౌడేపల్లె: మండలంలోని ఆమినిగుంటలో కోళ్లఫారమ్‌లో పనిచేస్తున్న భార్యాభర్తలు కె.శోభ, సుబ్రమణ్యంపై దాడిచేసిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు. చౌడేపల్లె నాయునివారిపాళ్యానికి చెందిన వై.రాజేంద్ర, సురేష్ శనివారం సాయంత్రం సుబ్రమణ్యానికి ఫోన్ చేసి దుర్భాషలాడారు. అంతటితో ఆగకుండా కోళ్లఫారమ్ దగ్గరకు వెళ్లి భార్యాభర్తలపై దాడి చేసి గాయపరిచారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

శివరాత్రి ఆదాయం రూ.35.75 లక్షలు

పిచ్చాటూరు: నాగలాపురం మండలం, సురుటపల్లి శ్రీ పళ్లికొండేశ్వరాలయానికి శివరాత్రి బ్రహ్మోత్సవాల ద్వారా రూ.35,75,418లు ఆదాయం సమకూరినట్లు ఆలయ చైర్మన్ ఏపీఎం బాలాజీ రెడ్డి తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే రెట్టింపు ఆదాయం వచ్చినట్లు వెల్లడించారు. శనివారం ఉదయం దేవదాయ శాఖ తిరుపతి డివిజన్ ఇన్‌స్పెక్టర్ ఫణిరాజశయన ఆధ్వర్యంలో 46 రోజులకు సంబంధించిన హుండీల లెక్కింపు చేపట్టారు. అనంతరం జరిగిన ధర్మకర్తల మండలి సమావేశంలో పలు అభివృద్ధి పనులకు తీర్మానాలు చేశారు. ఈఓ రామచంద్రారెడ్డి, కమిటీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత

చిత్తూరు అర్బన్:నగరంలోని ఫారెస్ట్ రోడ్డులో వన్‌టౌన్ సీఐ నరసింహరాజు శనివారం రెండు కిలోల గంజా యిని సీజ్ చేశారు. వివరాలు.. పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా ఓ అనుమానాస్పదంగా సంచరిస్తూ కనిపించాడు. పట్టుకోబోగా బ్యాగును వదిలేసి పరారయ్యాడు. బ్యాగులో గంజాయిని గమనించిన పోలీసులు వెంటనే స్వాధీనం చేసుకున్నారు. పరారైన వ్యక్తి శ్రీనివాసనగర్ కాలనీకి చెందిన లోకేష్(29)గా గుర్తించారు. నిందితుడి కోసం గాలిస్తున్నట్లు సీఐ తెలిపారు.

గణనాథుని సేవలో హైకోర్టు న్యాయమూర్తులు


కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి దేశాయ్‌కు స్వామివారి చిత్రపటం అందిస్తున్న ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి


ఏపీ హైకోర్టు న్యాయమూర్తి గోపాలకృష్ణారావుకు స్వామివారి చిత్రపటం అందిస్తున్న ఆలయ ఈఓ వెంకటేశు

కాణిపాకం (యాదమరి): కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయక స్వామిని శనివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఉదయం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గోపాలకృష్ణారావు, కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దేశాయ్ కుటుంబ సభ్యులతో కలసి స్వామివారి దర్శనార్థం విచ్చేశారు. ఆలయ ఈఓ వెంకటేశు, ఏఈఓ విద్యా సాగర్ రెడ్డి స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం వేదపండితులచే ఆశీర్వచనం అందించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు.

అట్రాసిటీ కేసు నమోదు

చిత్తూరు అర్బన్: భూ సమస్య విషయంలో డబ్బులు అడిగినందుకు దాడిచేసి, కులం పేరిట దూషించారని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో వన్‌టౌన్ పోలీసులు శనివారం అట్రాసిటీ కేసు నమోదు చేశారు. సీఐ నరసింహరాజు కథనం మేరకు.. నగరంలోని శ్రీనివాసనగర్ కాలనీకు చెందిన ప్రసాద్, హైరోడ్డులో మెడికల్ దుకాణం నిర్వహిస్తున్న నారాయణస్వామినాయుడు మధ్య భూ సమస్య ఉంది. ఇటీవల సమస్య పరిష్కారమైంది. అయితే అందులోని ఆర్థిక లావాదేవీల కారణంగా నారాయణస్వామినాయుడు, ప్రసాద్‌కు మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో 19వ తేదీన ప్రసాద్‌ను నారాయణస్వామినాయుడు కులం పేరుతో దూషించి కొట్టాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు నారాయణస్వామినాయుడుపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుచేసినట్లు సీఐ తెలిపారు.

వేర్వేరు చోట్ల ఇద్దరి ఆత్మహత్య


భూషణయ్య మృతదేహం

బంగారుపాళెం: మండలంలోని వేర్వేరు ప్రాంతాల్లో శనివారం ఇద్దరు వ్యక్తులు ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.వివరాలు.. మొగిలివారిపల్లె దళితవాడకు చెందిన బాలాజీ(47) చిత్తూరు-2 ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. కుటుంబ కలహాల కారణంగా మనస్తాపం చెంది ఇంట్లో చీరతో ఉరివేసుకున్నాడు. సోమల మండలం అన్నెంగారిపల్లెకు చెందిన భూషణయ్య (29) బంగారుపాళెం మండలం వేపనపల్లెకు చెందిన సుకన్యను వివాహం చేసుకుని ఇక్కడే నివసిస్తున్నాడు. పనిపాటా లేకుండా భూషణయ్య మద్యం సేవించి తిరుగుతూ ఉండడంతో భార్య మందలించింది. దీంతో మనస్తాపం చెందిన భూషణయ్య ఎగువబందార్లపల్లె పెద్దచెరువు సమీపంలో చెట్టుకు ఉరివేసుకున్నాడు. పోలీసులు సంఘటనా స్థలాలకు చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్

AUTOMOBILES

VEHICLE FOR SALE

■ MuraliCars:I20-13,11,Swift-13,11,10,09, DIZAIR-10,Vista-12,11,10,EECO-12,11, ALTO-08,Bolero-12,IndigoCS-09,08, Maruti 800-08,05.0877-2239079, 9849244563.

■ Van for Sale. TATA 207 Closed Body, 2009 Model, Good Condition Life Tax, Insurance Till May, No F.C Cont: Agsar Paints, Tirupati, 9440626680.

Education

COACHING

■ ECET, EAMCET & Inter సబ్జెక్టుకు కోచింగ్ క్లాసులు ప్రారంభం 01.03.2023, గర్ల్స్‌కు హాస్టల్ వసతి. పూర్ణసాయి కోచింగ్, భవానీ నగర్ సర్కిల్, తిరుమల బైపాస్ ప్రక్కన, తిరుపతి, 9399919861.

DIRECT FINAL YEAR

■ Last Chance:10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA,Regular/lateral entry.9381287629

DISTANCE EDUCATION

■ BA,B.Com,Gen/CS, B.Sc(All), M.Sc (All), MA (All), M.Sc (CS), Diploma, B.Tech,M.Tech &Paramedical Distance /Regular/Online Prog. ✆ 9494873721.

HOME TUTION

■ NEET Physics నందు 180/180 మార్కులు గ్యారెంటీతో Senior లెక్చరర్లచే విద్యాబోధన Online/Offline సౌకర్యం కలదు. ✆ 9866324681.

ONE/TWO SITTING

■ ఒకే సంవత్సరంలో B.Com, B.C.A, B.Sc, M.Sc, Degree, Diploma, B.Tech, MBA, Nursing, Ph.D (All), 100% Pass. A.P, T.N. University ✆ 9393622612

TRAINING

■ Govt పథకం DDU, GKY ద్వారా ఉచితంగా Computers, Tally, English మరియు టైలరింగ్ నందు శిక్షణ ఇచ్చి Jobs కల్పించబడును.ఉచిత హాస్టల్ వసతి కలదు. సంప్ర: 81061 46126.

Real Estate

■ తడ, అక్కంపేట, సూళ్ళూరుపేట, నెల్లూరు కృష్ణపట్నంపోర్టు ఏరియాలలో 20 నుండి 100 ఎకరములుఅమ్మదలచినవారు,కొనదలచినవారు. సంప్రదించండి: 93471 13459, 97098 26786.

FLAT FOR SALE

■ తిరుపతి నెహ్రూవీధి, అమృత బ్లాక్ అపార్టమెంట్ (జ్యోతి టాకీస్)1st Floor, North Face, 1210 Sqft Flat (With Wood Work) అమ్మబడును. ✆ 9866063922.

■ తిరుపతి పద్మావతి కళ్యాణమండపం ప్రక్కన నారాయణపురంలో2BHK(1524Sqft) ఈస్ట్ ఫేసింగ్ ఫ్లాట్ కబోర్డ్స్, ఇంటీరియర్స్‌తో కలిపి(57 లక్షలు)కార్‌పార్కింగ్. 9849612865, 9849612865.

■ తిరుపతి NGO's కాలనీలో న్యూ అపార్ట్‌మెంట్ నందు ఇంకో నెలలో గృహప్రవేశము నకు సిద్ధముగా ఉన్న 2BHK ఫ్లాట్లు అమ్మకానికి కలవు.(No Brokers Pls), 8341950678.

■ 2 BHK, 1250 Sqft, 3rd Floor, Opposite to Lift, East Facing Full Vastu,Car Parking, Radheshyam Appartments, Backside of Guest Line, Tirupati, ✆ 9493545680.

■ 2BHK & 3 BHK Flat for Sale in GO's Colony, Upadhyaya Nagar, Near Vaikuntapuram Arch, ✆ 86394 24003, 98664 09253.

■ తిరుపతి అవిలాల ధనలక్ష్మి నగర్ నందు ఉదయగిరి అపార్ట్‌మెంట్ నందు 2BHK, 1507 Sqft, 3 BHK 1998 Sqft Flats అమ్మబడును. ✆ 9493859332.

■ అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్ అమ్మబడును : తిరుపతి టౌన్ అలిపిరి బైపాస్ రోడ్డు దగ్గర శివ జ్యోతి నగర్ లోని శ్రీనివాస టవర్స్ లో 303 నెంబర్ ఫ్లాట్ (1200 sft) అమ్మబడును. 9440310989, 9052221058.

FOR SALE

■ గూడూరు చిల్లకూరు బైపాస్ దగ్గరలో మెగా వెంచర్ నుడా అప్రూవల్డ్ లే అవుట్ లో అంకణం కేవలం 45,000/- మాత్రమే. బ్యాంకులోను ఇన్‌స్టాల్‌మెంట్ సౌకర్యం కలదు. అన్ని వసతులతో ఇప్పుడు ఇల్లు కట్టుకొనుటకు అనువైన వెంచర్ సంప్ర:: ✆ 73865 89798, 85230 58539

HOUSE FOR SALE

■ తిరుచానూరు గ్రామములోని నేతాజి రోడ్డులో ఒక్కొక్కటి 24 అం. లలో నిర్మించిన రెండు ఇండ్లు అమ్మకమునకు కలవు. సంప్రదించండి: 9550515536.

■ పేరూరు, సహస్ర రామానుజనగర్ నందు మొత్తం 42 అంకణాల స్థలంలో 32 అంకణాలు (గ్రౌండ్+2) ఇల్లు అమ్మబడును. సంప్ర: 91547 88240.

LEASE

■ విశాలమైన ఖాళీ జాగా లీజుకై 147 అంకణాల ఉత్తర ముఖపు ఖాళీ జాగా ఖాదీకాలనీ, తిరుపతి నందు లీజుకు ఇవ్వబడును.సంప్ర: రమేష్, ✆ 9014231616.

LEASE / RENT

■ సర్వీస్ అపార్ట్‌మెంట్లు, హాస్టల్స్, హోమ్ స్టేలకు 3 ఫ్లోర్స్ బిల్డింగ్, 2 బెడ్ రూమ్‌లు కల 5 ఫ్లాట్స్ అద్దెకు ఇవ్వబడును. ✆ 8341880862.

■ లాడ్జిలో ట్రిబుల్ బెడ్‌రూములు-4,డబుల్ బెడ్‌రూమ్స్- 5 A/c&Non A/cసౌకర్యములతోలీజు& Rent కలదు. B.S.కాంప్లెక్స్,RTOఆఫీస్ ఎదురుగా, పెట్రోల్ బంక్ ప్రక్కన,రేణిగుంట, 9704582084.

■ తిరుపతి దగ్గరలో బాలు ఎవర్గ్రీన్ స్కూల్ బిల్డింగ్‌ను లీజుకు ఇవ్వబడును. భార్యభర్తలు ఇద్దరు టీచర్స్ కావలెను. స్కూల్ అనుభవం కల్గిన డ్రైవర్ కావలెను. 70366 12516, 83092 12014.

LEASE / SALE

■ తిరుపతి పట్టణ నడిబొడ్డున అన్ని వసతులు కల్గిన ఒక బ్రాండెడ్ A/c రన్నింగ్ హోటల్ (Veg/Non Veg) లీజుకు /సేల్‌కు ఇవ్వబడును. ✆ 8919762558.

PLOTS FOR SALE

■ సూళ్ళూరుపేట, గ్రద్దగుంట గ్రామం, ప్రియదర్శిని ఇంజనీరింగ్ కాలేజ్ దగ్గర యూనివర్సల్ టౌన్ వెంచర్‌లో P.No.48 & 49 (LA No.04/ GP/2011) అమ్మబడును. ✆ 9866063922.

■ తిరుపతి-చిత్తూరు రోడ్, నియర్ అపోలో హాస్పిటల్ Opp. సాయిక్రెసెంట్ & అయ్యప్పస్వామిగుడి వెనుక 7500 & 6500 అ. ఖాళీ జాగా అమ్మబడును. ఇంటికి అనుకూలం.9392898509, 9912223445.

■ ఉత్తర ముఖం, తుడా అప్రూవ్డ్ 70 అం. లు చదలవాడ కాలేజ్ వెనుక, దామినేడు, తిరుపతి అం. 1.10 లక్ష ఫ్లాటు అమ్మబడును. ✆ 9154909141.

■ అంకణం 12 వేలకే ఎర్ర చందనం చెట్లతో IIT దగ్గర మరియు తిరుపతి To బెంగళూరు రోడ్డుకు అనుకొని ఫైనల్ అప్రూవ్డ్ ప్లాట్లు కలవు డైరెక్ట్ ఓనర్ ✆ 9502774175 / 7995992114.

■ జగనన్న ఇండ్లకు వెళ్ళుదారిలో, అప్పలాయగుంట రోడ్‌లో, ఓపెన్ ప్లాట్లు సేల్స్‌కు కలవు. అంకణం 30వేలు మాత్రమే. సంప్ర: 86396 04626.

■ Plots for Sale Tirupati, Tuda Approved Located in Non-Polluting Electronic Hub, Opp. to TCL Company Facing 100 Ft Road is for Sale. Suitable for Commercial Space, Hotel, Shop Rooms, PG Hostel Home Stay etc. ✆ 9440168816, 9440248696.

■ తిరుపతి ఏర్పేడుIIT,IISER,సిల్క్స్ డెవలప్ మెంట్ యూనివర్సిటీ,అడిదాస్ షూ కంపెనీ, సోమానీ టైల్స్, సోలార్ ప్యానల్స్ కంపెనీలతో వేలాది ఉద్యోగఅవకాశాలు వస్తున్న నేషనల్ హైవేకు అనుకొనిCC/BTరోడ్స్,ఎలక్ట్రిసిటీ,గేటెడ్ కమ్యూనిటీతో తుడా అప్రూవ్డ్ ప్లాట్లు కలవు. 9848024768.

■ తిరుపతి,రామానుజపల్లికి గొల్లపల్లికి మధ్యలో, 150 బైపాస్ దగ్గర నాయుడు ఇండ్ల వద్ద 34x55 ఈస్ట్ ఫేస్ రెసిడెన్షియల్ ప్లాట్ అమ్మబడును. 79815 78804, 83743 85226.

■ Plots in Tirupati. తుడా అప్రూవల్ కాబడి విమానాశ్రయానికి 2కి.మీ దూరంలో కాలుష్యంలేని ఎలక్ట్రానిక్ హబ్‌లో TCL కంపెనీకి ఎదురుగా 100 అడుగుల రోడ్డు అనుకొనివున్న ప్లాట్లు అమ్మబడును. వాణిజ్య అవసరాలకు P.G.హాస్టలుకు, షాపు రూములకు & హోటల్ పెట్టుకోవడానికి అను కూలం. ✆ 94401 68816, 94402 48696.

■ నెల్లూరులో ప్లాట్లు : సత్యంజీ, MK సహజ, పార్థ I,II,III,జనచైతన్య,అపోలో,ఆదిత్య,వసుధ,విజయలక్ష్మి, మహావీర్, ప్రశాంతి, త్రివేణి లే అవుట్‌లలో ప్లాట్లు అమ్మదలచిన సంప్ర.94405 40376.

■ సూళ్ళూరుపేట నేషనల్ హైవే-5 అనుకొని Opp. తారకరామ Textile Park ఎంట్రన్స్‌కు చేరువలో సత్యంజీ నగర్ అప్రూవ్డ్ లే అవుట్ నందు 50 అం॥ కమర్షియల్ ప్లాటు (Car Home ప్రక్కన) అమ్మకానికి కలదు. సంప్ర.9884632183,7358708748.

TO-LET

■ తిరుపతి ఎన్.జి.ఒ.కాలనీ, రామచంద్ర మిషన్ ఎదురు వీధి, 1st Floorలో అన్ని సౌకర్యాలతో ఉన్న 2 BHK ఇల్లు అద్దెకుగలదు. అద్దె రూ.14 వేలు శాఖాహారులకు మాత్రమే ✆ 9849020208

■ రేణిగుంట కొత్త చెక్‌పోస్ట్ శ్రీకాళహస్తి రోడ్ దగ్గర హోటలకు ఉపయోగపడు 30x67.5 2అంతస్తుల భవనము వాటర్ సౌకర్యం 24గం. అన్ని వసతులు గల బాడుగకు ఇవ్వబడును. 9704582084.

■ 2 BHK, G.Floor, E. Facing house with Car Parking at 18-3-62/1, Shanti Nagar, K.T. Road, Tirupati. Vastu compliant with individual bore&Telugu gangawater. 8179114563.

■ అత్యంత రద్దీ ప్రాంతంలో Doctors Area లో Office/DoctorsకొరకుCabinఅద్దెకివ్వబడు ను, అడ్రస్ అభయ ఫిజియోథెరపీ క్లినిక్ నందు మనోహరి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రక్కన, Reddy&Reddy కాలనీ తిరుపతి, 9573204820

Services

■ మన నరేంద్ర హాస్పిటల్స్‌లో క్యాషలెస్ హెల్త్ స్కీమ్స్, TPA's, Arogya Sahayataha (Excise Dept.,Health & Medical Welfare) AP SPCDCL, AP GENCO,AP TRANSCO & Govt. ఎంప్లాయిస్ ఫ్రీ రీయంబర్స్‌మెంట్లు కలవు. 0877-2223435, 7032081133.

■ వ్యక్తిగత, వ్యాపారం, వ్యవసాయ ఆస్తి, టేకోవర్ లోన్, NPA కేసులు తక్కువ సిబిల్ స్కోర్ కూడా రుణానికి వర్తిస్తాయి. సంప్ర: 94630 26237

WATER PROOFING

■ స్లాబ్ బాత్‌రూమ్ లీకేజీలు, గోడచెమ్మలు, క్రాకులు, స్లాబ్ సీలింగ్ పెచ్చులు ఊడుతున్నా! బ్రాండెడ్ కెమికల్స్ తో నిపుణుల చేత టెక్నాలజీ ద్వారా 10 సం॥ల గ్యారంటీతో బాగుచేయబడును. ఫోన్ : 8705252858

ASTROLOGY

■ విద్య, ఉద్యోగం, ప్రేమ, పెళ్లి, భార్య భర్తల కోర్టు సమస్యలు మరియు వ్యాపారం, కళా రంగం, రాజకీయం, గ్రహ, గృహ సమస్యలను మీ ముఖం చూసి చెప్పబడును. శాంతి పూజలు చేయించబడును.ఓంశ్రీ జ్యోతిష్యాలయం, శ్రీ రాజరాజేశ్వరి గుడి ఎదురుగా, నెల్లూరు. సంప్రదించండి: 70974 44947.

BEAUTY CARE

■ 1st Time Launched in Tirupathi M.K. Permanent Makeup Clinic Academy/ Laser Hair Removal/Beauty/Whight Loss/ Skin & Hair Treatments.8297999599, 8096133456.



OLD AGE HOME

■ శ్రీ పద్మావతి వృద్ధాశ్రమము, అలిపిరి రోడ్డు, తిరుపతి, పుట్టినరోజు,పెళ్ళిరోజు, పెద్దల జ్ఞాపకార్థం రోజు, అన్నదానం చేసి చరితార్థులు కండి, వృద్ధాశ్రమం నిర్మాణంలో దాతల పేర్లు, కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థం గదులపైన పేరు వేయబడును. వృద్ధాశ్రమాలకు బియ్యము, నిత్యావసర సరుకుల వితరణ చేయు వారికి ఆదాయపు పన్ను సెక్షన్ 80జి, ప్రకారం మినహాయింపు కలదు. సంప్రదించండి: 9666045442, Mother Theresa Girijana Seva Trust, UBI A/c No. 181911100001024, IFSC Code: UBIN: 0818194.

BUSINESS SERVICE



BUSINESS OFFER

■ HEALTHEEK కంపెనీవారు ఫార్మాస్యూటి, అగ్రి, హోమ్‌కేర్ ప్రొడక్ట్స్ ఏరియావైజ్ స్టాకిస్టు కావలెను. మరియు ఏరియా మేనేజర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 8500566177

■ ప్రముఖ కంపెనీలో పని చేయుటకు మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ కలిగిన వారు Agents గా కావలెను. ఫోన్ : 9034974058

■ పర్మినెంట్ బిజినెస్ వర్కెడ్ పెట్టుబడిలోనే లైఫ్ టైమ్ మాస్టర్ ఫ్రాంచైజ్ లీడింగ్ మల్టీ బిజినెస్ డైలీ సపోర్టు+ట్రైనింగ్+మంచి భవిష్యత్తు + ఆదాయం +15 సం॥ల అనుభవం. ఫోన్ : 9908743803

MARRIAGE SERVICES

వధువు కావలెను

■ రెడ్డి 29yrs/5'.11"/ బిజినెస్ చేస్తూ సం.కు 10 లక్షలు సంపాదిస్తూ 2 కోట్ల ఆస్తి గల వరుడుకు రెడ్డి, యాదవ కులంలో కుజ దోషం కల్గిన వధువు కావలెను. ✆ 7893470717.

HEALTH CARE



CARDIOLOGY

■ డా॥సి.వెంకటరమణ,M.D,D.M(కార్డియాలజి),ప్రముఖ గుండె వైద్య నిపుణులు,సంపూర్ణ గుండెచికిత్స,2Dఎకో,చిన్నపిల్లలగుండె స్కానింగ్, ఆంజియోగ్రామ్,ఆంజియోప్లాస్టి,వెంటిలేటర్ సదుపాయం,24గం॥ఐంటెన్సివ్‌కేర్‌సదుపాయం. APSPDCL,గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీ ఇంబర్స్‌మెంట్ సౌకర్యం. గుండెకు సంబంధించిన ఏ సమస్యకైనా సంప్ర:వెంకటరమణ గుండె &మెటర్నిటీహాస్పిటల్,10-3-206/ఎ3/ఎ,రెడ్డి&రెడ్డి కాలని,తిరుపతి,9490109100,0877-2258183.

CHEST PHYSICIAN

■ డా॥సి.తిరుమల,MD(చెస్ట్)శ్రీజాగన్నాథ్‌ఆలర్జీ & చెస్ట్‌హాస్పిటల్,శ్వాసకోశవ్యాధులనిపుణులు. ఆస్మా, ఆయాసం, దెమ్ము, దగ్గు, TB, కోవిడ్ సమస్యలకు సంప్ర:రెడ్డి &రెడ్డి కాలని,తిరుపతి, 9441174811.

■ డా॥ ఎస్.సుబ్బారావు, MD (చెస్ట్) ఊపిరితిత్తుల వ్యాధులనిపుణులు. 24గం. అత్యవసర కేసులు, రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. S.V.ఆలర్జీ & చెస్ట్ హాస్పిటల్.రెడ్డి&రెడ్డి కాలని,కళ్యాణ్ జ్యువలరీ వీధి,తిరుపతి. 0877-2254208, 9441486168.

DIABETOLOGIST

■ డా॥ డి.యస్.రెడ్డి, సీనియర్ కన్సల్టెంట్, షుగర్, థైరాయిడ్, బి.పి, జ్వరాలు, అత్యాధునిక ల్యాబ్ రేటరి, ఇ.సి.జి, పాదముల పరీక్షలు కలవు. డి.యస్.ఆర్.డయాబెటీస్ సెంటర్, అన్నమయ్య సర్కిల్, R.C.రోడ్, తిరుపతి, 0877-2241071.

■ షుగర్,నరాలు, రక్త పరీక్షలుప్రతిరోజు 12 -3P.M వరకు100లకే చేయబడును. డా.బి.కోటేశ్వర రావు, తిరుపతి,డయాబెటీస్‌సెంటర్,భవానీనగర్,Opp. ఆంజనేయస్వామిగుడి,TPT. 984924 7061,2288555.

■ డా॥ పి.కృష్ణప్రశాంతి, M.D., సీని యర్ ఫిజిషియన్ &షుగరు వ్యాధి నిపుణురాలు, జ్వరములు, డయాబెటిస్ (షుగర్), బి.పి, థైరాయిడ్, కాళ్ళవాపులు, దీర్ఘకాలిక వ్యాధులకు,గర్భిణీ స్త్రీలకు వచ్చు మెడికల్ వ్యాధులకు చూడబడును. హర్షితహాస్పిటల్, రెడ్డి&రెడ్డి కాలనీ, తిరుపతి, 0877-2251116, 2255357, 9849184990.

DIAGNOSTIC CENTER

■ మెడిలేబ్‌డయాగ్నస్టిక్ సెంటర్, రెడ్డి&రెడ్డి కాలని, తిరుపతిలో అన్నిరకాల మాస్టర్‌హెల్త్‌చెకప్,డయాబెటిక్ ప్యాకేజీలు,థైరాయిడ్, లివర్, కిడ్నీ,జ్వరాలకు హార్మోన్లు, విటమిన్లు, రక్త, మూత్రపరీక్షలు, డిజిటల్ ఎక్స్‌రే, ఇసిజి,అల్ట్రాసౌండ్‌స్కాన్,2Dఎకో,బయాప్సీ,డయాబెటిక్‌ఫుట్‌పరీక్షలసదుపాయంకలవు. 9666138962.

EYE CARE CENTRE

■ డా.P.A.S.చలపతిరెడ్డి,MS(Oph).డా. I.Thanusha M.S(Oph), సప్తగిరి ఐ కేర్ సెంటర్, TML Bypass Rd,TPT,కంటి వైద్యనిపుణులచే కంటిపరీక్షలు,ఆపరేషన్లు&జర్మన్ టెక్నాలజీతో పవర్ అద్దాలు వాడుతున్న వారికి లాసిక్ లేజర్ చికిత్సచేయబడును.వీరు(మధురై),Bangalore, Hyd, చెన్నైలోప్రత్యేక శిక్షణపొందినారు.(Govt. Eomp's కుటీఇంబర్స్‌మెంట్Insurance&(EHS)ఆరోగ్యశ్రీ 2280488, 9849012366,Time:9.30A.M-8P.M.

GASTROENTEROLOGIST

■ డా. S.హరివాభరెడ్డి, M.S, FMAS., FAIS., సీనియర్ ల్యాపరోస్కోపిక్&జనరల్‌సర్జన్,ఎండోస్కోపిస్ట్ ,కడుపునొప్పులు,అపెండిక్స్,గాల్ బ్లాడర్ లో రాళ్ళు,హెర్నియా,హైడ్రోసీల్, థైరాయిడ్,రొమ్ముగడ్డలకు, గర్భాశయ & అండాశయ గడ్డలకు, డయాబెటిక్ ఫుట్ (పాదముల)సమస్యలన్నింటికి చికిత్స & ఆపరేషన్లు చేయబడును. హర్షిత హాస్పిటల్, రెడ్డి&రెడ్డి కాలనీ, తిరుపతి, 0877-2251116, 2255357, 9849184990.

NEUROLOGIST

■ డా.కె.నిరంజన్‌బాబు,M.D(Med).D.M(Neuro) పక్షవాతం(Strokes),I.C.U(24hrs)ఫిట్స్(మూర్ఛ)తలనొప్పి,మైగ్రేన్,తలతిరుగుట, తిమ్మిర్లు,మెడ, నడుము,కండరాలునొప్పులు,సంప్ర: సాయినారాయణ న్యూరో&మెటర్నిటీకేర్, DBR హాస్పిటల్ వెనుక, కొర్లగుంట,తిరుపతి, ✆ 9494403825.

■ డా॥M.సుధాకర్‌రావు M.D(Gold Medalist) D.M. (Neurology) అన్ని రకముల మెదడు, వెన్నుపూస,నరముల జబ్బులు చూడబడును. సుధాకర్ న్యూరో క్యూర్, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి,0877-2250600,9949916060.

RHEUMATOLOGY

■ డా.పి.దామోదరం,MD,DM(NIMS)రుమటాలజిస్ట్-కీళ్ళవాతం నిపుణులు,శుభోదయ రుమటాలజీ సెంటర్,Opp. SBH Bank, జయనగర్, తిరుపతి,9391344644, 9704582045.

Wanted

■ We are Hiring HR Executive (Female) Exp.0-1 Yrs,Q: Any Degree/PG 2020-22 Passedout,Sal:10-15K, Beam HR Services, Tirupati, ✆ 7794881306, 7075556557.

■ తిరుపతిలో ప్రముఖ హోటల్‌లో పనిచేయుటకు రూం బాయ్స్ మరియు రిసెప్షనిస్ట్ వెంటనే కావలెను. జీతం:10,000- 15,000, ✆ 9346909051, 8801880415.

■ చిత్తూరు టీ సెంటర్‌కు వివిధ రకాల ఫ్లేవర్స్ టీలు, ఇరానీ టీ చేయడంలో మంచి అనుభవం వున్న టీ, కాఫీ మాస్టర్లు, ఫాస్ట్‌ఫుడ్, వంట మాస్టర్లు కావలెను.✆ 6302007450.

■ Wanted Staff: Lower Class Teachers-3, Higher Class Maths Teachers-3, Tutors-5,Cooking Master-3, Store Sales Man-2, Part Time 6,000 to 10,000, Full Time: 13,000 to 18,000, Qual:10th,Inter, Degree Housewifes also, Dharani Institutions, Near West Church, Tirupati, Contact Directly: 9701159704.

■ తిరుపతి ప్రముఖ Electronic Show Room లో పనిచేయుటకు ఏదేని డిగ్రీ/Dip./ITI/ఫీల్డ్‌వర్క్‌లలో Experience గల Male అభ్యర్థులు -4 Nos కావలెను.Two Wheeler Vehicleకల్గినవారు మాత్రమే సంప్రదించండి. Sal:12,000, 9440076879.

■ కడప, అన్నమయ్య జిల్లా పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు 10thచదివి, 50yrs లోపు వారు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం: 15,000 ESI+ PF+ఉచిత వసతి. 9246803657, 8639097057.

■ Job Oriented. Free Traning & Placement Designing & Multi media Courses ఉచితంగా నేర్పించబడును. Q: Any Degree Cont: PGR Digitals Near Annamaiah Circle, Tirupati. 8686584114

■ We are looking for Experience in Receptionist & Bell Boys for a leading Hotel in Tirupati who have good knowledge in Hotel Front Desk Operation and Good Communication Skills. 9494798787.

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9058508586

■ Wanted Sales Executives, Supervisors and female receptionist intrested candidates can walk in Sri Durga Force S.V. Auto Nagar, Renigunta Road, Tirupathi. Cell:9059927027.

■ లక్ష్మీకుభేర గోల్డ్ & ప్రాపర్టీ ఫైనాన్స్‌లో పనిచేయుటకు ఫైనాన్స్ ఫైల్స్ కలిగిన ఏజెంట్లు కావలెను. అవినాష్ చౌదరి ✆ 83415 64750

■ 150 సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ ఆంధ్ర,తెలంగాణ ప్రతి జిల్లాలో మా బ్రాంచ్‌లో పనిచేయుటకు కావలెను.Bright Future కంపెనీ. Age: 18-32సం॥. M/F. సంపాదన: 10-15kతో ప్రారంభం. సంప్ర : TS : ఫోన్: 79811 68439, ఫోన్: AP : 78682 43104

■ ధరణికోట చరితరెడ్డి డిఫెన్స్ అండ్ స్పోర్ట్స్ అకాడమీ (సిఆర్‌డిఏ) నందు పనిచేయుటకు PROలు కావలెను. సంప్ర: 9876983382, 9032329277

■ మిడ్వెస్ట్ గ్రానైట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ - కడప సిద్ధవటం నందు పనిచేయుటకు మంచి అనుభవం కలిగిన "Excavator Machine" ఆపరేటర్స్ కావలెను. జీతం: 25,000+PF+ESI+ గ్రాట్యుటీ సదుపాయం కలవు. ఫోన్ : 8949406068.

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారాని 8500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 9573833520, 9059833520

■ బేస్ట్ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి+ భోజనం, జీతం: 20K ఏజెంట్ కమీషన్ 5K. ఫోన్ : 9640300074

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థకు టెలికాలర్స్, ఆఫీస్ అడ్మిన్ & Door to Door మార్కెటింగ్ చేయుటకు స్త్రీ& పురుషులు కావలెను. ఆకర్షణీయమైన జీతం+ఇన్సెంటివ్స్, 8639857115.

■ Wanted Teachers for Pre Primary, Primary and Higher Clases (All Subjects) & Coordinators in a reputed School of Renigunta. ✆ 9032008952.

■ Corporate బ్యాంక్‌లలో పనిచేయుటకు Cashiers, Clerks,Senior Officer, (Sales) Attenders కావలెను. జీ: 12,000 -40,000 వరకు. ✆ 9642506425, 8297797197.

■ ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థలో పని చేయుటకు ఇన్సూరెన్స్ అనుభవం కల్గిన లీడర్స్‌కు ప్రాధాన్యత, ఆకర్షణీయమైన జీతం+ ఇన్సెంటివ్. సంప్ర: 9505850438, 9390278212.

■ ప్రముఖ డిజిటల్ మార్కెటింగ్ కంపెనీలో పనిచేయుటకు Aditing Graphics, కంప్యూటర్‌లో పూర్తి అవగాహన కల్గినవారు స్త్రీ &పురుషులు కావలెను. P/F Time, జీ:10K to 15K, 8639857115.

■ Walk-in-Interview Daily 9.00 am For Civil Engineers & Sales Girls Cont: G.K. Associates, M.R.Palli, Tirupati. ✆ 9603086616

■ విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, బోర్ వెల్ డ్రైవర్-3, హెల్పర్స్-5, జీతం: 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 90300 44646.

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కం॥లో నెలకు లక్షపైగా సంపాదించే అవకాశం. ఆసక్తి ఉన్నవారు సంప్ర: M/F టీమ్ లీడర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ జాబ్స్ Ph: 9440787678, 6303727932

■ ఎలక్ట్రిక్ వాహనాల మార్కెటింగ్ కొరకు LIC ఏజెంట్స్, MLM లీడర్స్, మార్కెటింగ్ పర్సన్స్, అన్నిప్రాంతాలలో డీలర్స్ కావలెను. సంప్ర: 8790087557

■ Security Wanted in TADA for MNC 13500 Net Salary, ESI, PF, Free Food, Free Transport, Paid Room. Ph : 8826200216, 8247563231.

■ VIP's ఇంట్లో పేషెంట్‌ను చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను. ఆయా, వార్డ్ బాయ్స్ నర్సులు, వంటవారు, Rmp Dr. Q-5th-డిగ్రీ, 10-30 వేల జీతం, భో+రూం ఫ్రీ, Hyd. ఫోన్ : 7396335099